నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

ఆదివారం 3 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 3, 2023 | VIKARABAD | పేజీలు : 8 PAGES




హిమాయత్‌సాగర్‌లోని లార్డ్స్ ఇంజినీరింగ్ కాలేజీ వద్ద పోలీసుల బందోబస్తు

# నేడే ప్రజా తీర్పు





ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి, రంగారెడ్డి కలెక్టర్ భారతి హోళికేరి

**నేటి ఓట్ల లెక్కింపుతో అభ్యర్థుల భవితవ్యం తేలనున్నది.** ఉమ్మడి జిల్లాలో ఓట్ల లెక్కింపునకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. రంగారెడ్డి జిల్లాలోని 8 అసెంబ్లీ స్థానాల ఓట్ల లెక్కింపునకు మూడు కేంద్రాలు, వికారాబాద్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల ఓట్ల కౌంటింగ్ కోసం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడేందుకు ఇంకా కొన్ని గంటల సమయం మాత్రమే మిగిలి ఉండడంతో ఇటు అభ్యర్థులు, అటు ప్రజల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది. ఒక్కో నియోజకవర్గానికి సంబంధించి ఓట్ల లెక్కింపునకు 14 చొప్పన టేబుళ్లను ఏర్పాటు చేయగా.. 400 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న నియోజకవర్గాల కోసం అదనపు టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలు కానుంది. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించి.. 8.30 గంటల నుంచి ఈవీఎంలలోని ఓట్లను లెక్కించనున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు చర్యలను చేపడుతున్నది. మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసింది.

-వికారాబాద్, డిసెంబర్ 2(నమస్తే తెలంగాణ)

సెంటర్ స్ప్రెడ్‌లో..

- ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం.. ఉత్కంఠకు నేటితో తెర
- వికారాబాద్ జిల్లాలో ఒకచోట, రంగారెడ్డి జిల్లాలో మూడు చోట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాటు
- ఒక్కో నియోజకవర్గానికి 14 చొప్పన కౌంటింగ్ టేబుళ్లు
- 400లకు పైగా పోలింగ్ కేంద్రాలు ఉన్న సెగ్మెంట్లలో అదనపు టేబుళ్లు..
- ఉదయం 8 గంటల నుంచే ఓట్ల లెక్కింపు ప్రక్రియ
- ముందుగా పోస్టల్ బ్యాలెట్లు, తర్వాత ఈవీఎంల ఓట్ల కౌంటింగ్.. మూడంచెల భద్రతతో పోలీసుల బందోబస్తు



హిమాయత్‌సాగర్‌లో కౌంటింగ్ కోసం ఏర్పాటు చేస్తున్న టేబుళ్లు..

## వైభవంగా పెద్ద జాతర

- కొలిచిన వారికి కొంగుబంగారం అనంతపద్మనాభస్వామివారు..
- 7న చక్రతీర్థంతో పరిసమాప్తం
- భక్తుల తాకిడితో సందడిగా ఆలయ పరిసరాలు

8



## విన్నింగ్.. బెట్టింగ్

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల వేళ ప్రధాన నియోజకవర్గాలపై బెట్టింగ్‌లు ఊపందుకున్నాయి. ఇవి ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికో, పక్కనున్న ఎల్బీనగర్ నియోజకవర్గానికో పరిమితం కాలేదు. రాష్ట్రంలో హాట్ టాపిక్ అయిన, ప్రధాన అభ్యర్థులు, ప్రముఖులు నిల్చున్న చాలా నియోజకవర్గాలపై ఇక్కడ పల్లెల్లోనూ బెట్టింగులకు దిగుతున్నారు. 'అన్నా.. ఏమంటవే.. ఏది గెలుస్తది.. బెట్టు కట్టిన.. వొస్తయంటవా పైసల్' అంటూ తెలిసినోళ్లకు ఫోన్లు చేసి ఆరా తీస్తున్నారు. మరికొందరు టీవీలో చర్చలు, యూట్యూబుల్లో విశ్లేషణలు అదేపనిగా చూసేస్తున్నారు. నేడు ఫలితాలు వెలువడనుండగా.. సామూహికంగా వీక్షించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

-పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 2

8

- ఓట్ల కౌంటింగ్ వేళ జోరుగా పందేలు
- ప్రముఖులు నిలుచున్న చోట్లపైనే ఆసక్తి..
- సామూహికంగా ఫలితాలు చూసేలా ఏర్పాట్లు